www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 30 నవంబర్ 2022

యుటిఎఫ్ లక్ష్మీరాజకు నోటీసు

కడప అర్బన్ : విజయవాడలో ఈనెల 30న నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి ధర్నాలో పాల్గొనరాదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజకు పోలీ సులు నోటీస్ నోటీసు అందజేశారు. 144 సెక్షన్ 30 సెక్షన్ పోలీసు యాక్ట్ అమ లులో ఉన్నం దున చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొంటే చట్ట రమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. వెళ్లకూడదని నోటీసు జారీచేశారు. నోటీ సును వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ అంజి నాయక్ అందజేశారు.

నోటీసు అందుకుంటున్న లక్ష్మీరాజ

మాజీ మంత్రి వివేకా కేసు బదిలీ



తెలంగాణ సిబిఐకి విచారణ బాధ్యతలు

సుప్రీం తీర్పుపై జిల్లా వ్యాప్తంగా చర్చ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసింది. రాష్ట్రంలో సిబిఐ విచారణ బృందంపై కేసు నమోదు కావడం, ఫలితంగా విచారణ ఆలస్యం కావడం, విచారణ తీరుపై అసమ్మతం ఎదురైన పరిస్థితుల నేపథ్యంలో వివేక సతీమణి, కుమార్తెలు వైఎస్ సౌభాగ్యమ్మ, వైఎస్ సునీతమ్మ కేసును పొరుగు రాష్ట్రాలకు బదిలీ చేయాలని గతంలో హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మంగళవారం సుప్రీంకోర్టు విచారించి బాధితుల ప్రాథమిక హక్కుల మేరకు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసేందుకు ఆదేశించింది. వివేకా హత్య తీరుతెన్నుల వివరాలను ఓసారి పరిశీలిస్తే...2019 మార్చి 15న స్వగృహంలోనే హత్యకు గురయ్యారు. ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు గుండెపోటుతో మృతి చెందారని నమ్మించే ప్రయత్నం చేశారు. అనంతరం పోలీసులు, మీడియా పరిశీలన, పలువురు సందేహాల అనంతరం పోలీసులు హత్యగా నిర్ధారించిన విషయం తెలిసిందే. హత్యానంతరం అప్పటి టిడిపి సర్కారు విచారణ నిమిత్తం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ విచారణ నేపథ్యంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ బృందం వివేకా హత్య కేసును సిబిఐకు అప్పగించాలని హైకోర్టును ఆశ్రయించారు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు హైకోర్టులో వేసిన రిట్‌ను ఉపసంహరించుకుని సిట్ సభ్యుల సంఖ్యను పెంచింది. హత్య కేసు విచారణ జరుగుతున్న తీరుపట్ల మృతుని సతీమణి, కుమార్తెలు వైఎస్ సౌభాగ్యమ్మ, సునీతమ్మ అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టుకు వెళ్లి సిబిఐ విచారణ కోరారు. అనంతరం హైకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. అనంతరం సిబిఐ విచారణను వేగవంతం చేసింది. నెలల తరబడి కడప, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక లావాదేవీల కోణం మొదలుకుని క్రిమినల్ కోణం వరకు దర్యాప్తు చేసింది. అనంతరం పలువురు సాక్షులను గుర్తించి విచారించింది. అనంతరం మృతుని డ్రైవర్ దస్తగిరిని అదుపులోకి తీసుకుని అప్రూవర్‌గా మార్చి మరో ఐదుగురి నిందితుల్ని విచారించింది. కోర్టులో ప్రవేశపెట్టి కొందరికి రిమాండ్ విధించింది వంటి శిక్షలు కురిపించింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఉపద్రవం కరోనా కారణంగా కొంత మందగించింది. సిబిఐ బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వంటి అంశాలు రావడం, ఇందులోనూ విచారిస్తున్న ఓ సిబిఐ అధికారిపై విచారణను ఎదుర్కొంటున్న నిందితులే కేసు పెట్టడం, సిబిఐ వాహన డ్రైవర్‌ను జిల్లాను విడిచి వెళ్లిపోవాలని బెదిరించడం వంటి పరిస్థితుల నేపథ్యంలో కేసు విచారణ తీరు, సాక్షుల భద్రత వంటి సమస్యలు తలెత్తడం తెలిసిందే. వివేకా సతీమణి, కుమార్తెలు సౌభాగ్యమ్మ, సునీతమ్మ సుప్రీం కోర్టును ఆశ్రయించడం, తాజాగా తీర్పు రావడం జిల్లా వ్యాప్తంగా ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

2, 3 తేదీల్లో సిఎం జిల్లా పర్యటన

ప్రజాశక్తి - కడప/పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబర్ 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్న పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో పర్యటనను సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ఎస్‌పి అన్బురాజన్, జెసి సాయికాంత్‌వర్మ, కమిషనర్ ప్రవీణ్‌చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా, డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్‌తో కలసి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సమావేశంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు యదుభూషన్‌రెడ్డి, పెద్దిరాజు, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, సిపివో వెంకట్రావు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటన నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ విజయరామరాజు అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి దిద్దికుంట రవిశంకర్ కుమార్తె వివాహ వేడుకలకు సిఎం జగన్ హాజరు కానున్నారు. వివాహం జరగబోయే ఎస్‌సిఎస్‌ఆర్ కల్యాణ మండపం వద్ద వాహనాలు పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎలంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.అనంతరం పులివెందుల మోడల్ టౌన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆయన పరిశీలించారు. మండల పరిధిలో రాయలపురం బ్రిడ్జి నిర్మాణ పనులు , మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు,స్పోర్ట్స్ కాంప్లెక్స్, అహోబిలాపురంలోని పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో అభివృద్ధి పనుల పై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వెంటన జెసి సాయికాంత్ వర్మ, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి , ఆర్‌డిఒ వెంకటేశు, తహశీల్దార్ మాధవ్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి, పురపాలక చైర్మన్ వల్లపు వరప్రసాద్, వైస్ చైర్మన్లు వైయస్ మనోహర్ రెడ్డి, హఫీజ్, ఇతర శాఖ అధికారులు ఉన్నారు.

పులివెందుల బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

పర్యటన వివరాలు ఇలా...

ముఖ్యమంత్రి గన్నవరం నుంచి బయలుదేరి 11:15 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 11:50 గంటలకు లింగాల మండలం పార్నపల్లి గ్రామం సిబిఆర్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం సిబిఆర్ రిజర్వాయర్ బోటింగ్ జెట్టిని ప్రారంభిస్తారు. 12:40 గంటలకు పార్నపల్లిలోని వైఎస్‌ఆర్ లేక్ వ్యూ పాయింట్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4:30 గంటల వరకు అక్కడే ఉండి ప్రజల వినతి పత్రాలు స్వీకరిస్తారు. తరువాత 5 గంటలకు ఇడుపులపాయ వైఎస్‌ఆర్ ఎస్టేట్‌కు చేరుకుంటారు. మరుసటి రోజు హెలికాప్టర్లో బయలుదేరి పులివెందుల బాకరాపురం హెలి ఫ్యాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి ఉదయం 9 గంటలకు రోడ్డు మార్గన పులివెందుల - కదిరి రోడ్డులోని ఎస్‌సిఎస్‌ఆర్ కల్యాణమండపంలో నిర్వహించే వివాహ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో 10.10 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుని విమానంలో గన్నవరానికి వెళ్తారు.

దక్షిణ మధ్య రైల్వే జిఎంకు వినతుల వెల్లువ

కడప రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్

ప్రజాశక్తి - కడప

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం సాయంత్రం సాధారణ తనిఖీలలో భాగంగా కడప రైల్వే స్టేషను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటకల్ నుంచి రేణిగుంట మధ్య ఉన్న స్టేషన్ల అభివృద్ధి, ఇతర అంశాలపై ప్రతి స్టేషన్‌నూ తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కడప రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కడప రైల్వే స్టేషన్‌లోని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్. బి శ్రీనివాసులు సిబ్బంది అరుణ్ కుమార్ జైన్ కు స్వాగతం పలికారు. ఆస్పత్రి పనితీరు జిఎంకు వివరించారు. ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. రైల్వే ఉద్యోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన వెంట డిఆర్ఎం వెంకట రమణారెడ్డి, పిసిఒ ఎం ధనుంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జాన్ ప్రసాద్, కడప స్టేషన్ మేనేజర్ డి.ఎన్. రెడ్డి, ఆర్‌పిఎఫ్ నాగరాజు, శంకర్, అధికారులు సిబ్బంది ఉన్నారు.

జిఎంకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

జిఎంకు సిపిఎం వినతి

కడప అర్బన్ : కడప రైల్వేస్టేషన్‌లో హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం కడప స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. రైలు నంబరు 22919/22920 అహ్మ దాబాద్ హమ్‌ఫాసర్ ఎక్స్‌ప్రెస్ రేణిగుంట నుంచి గుంతకల్ వరకు వెళ్తుందని, కడప (హెచ్‌ఎక్స్) స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రైళ్లు కడపలో ఆగేలా చూడాలని వినతిపత్రం అందజేశారు.

టిడిపి ఆధ్వర్యంలో..

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి. ఎస్. అమీర్ బాబు ప్రత్యేక రైళ్లు వివిధ ప్రాంతాలకు వారానికి రోజూ నడిపేలా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, పార్లమెంటు అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర నాయకులు సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా రైల్వే స్థానిక సమస్యలను పరిష్క రించాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కడప రైల్వే స్టేషన్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ఒకవైపు ఒక లిఫ్ట్ మాత్రమే ఉందని రెండ వ వైపు మరో లిఫ్ట ఏర్పాటు చేయాలని కోరారు.

కడప - బెంగళూరు రైలు మార్గం వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006లో కడప బెంగళూరు బ్రాడ్ గేజ్ లైను మం జూరైందని, 268 కిలోమీటర్లకు గాను ఇప్పటి వరకూ కేవలం 21.3 కిలోమీటర్లు పూర్తి అయిందని, మార్గాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కొండా పురంలో అన్ని రైలను ఆపాలన్నారు **కమలాపురం స్టేషన్లో అన్ని రైలు ఆపాలి..** కమలాపురంలో వెంక టాద్రి ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఆగుతుందని, కొండాపురం, రాయలసీమ, హరిప్రియ, ముంబై- చెన్నై, విశాఖ- కడప, వెంకటాద్రి రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ సభటూరు ప్రసాదరెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. రైల్వే బోర్డు మీటింగ్‌లో రైళ్ల ఆపేందుకు నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు చెప్పారు.

ప్రాంతీయ సమన్వయకర్తగా రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ పోలీస్ నియామక మండలి (ఏపీఎస్ఎల్పీఆర్బీ) పరీక్షలు-2022 ప్రాంతీయ సమన్వయకర్తగా యోగి వేమన విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్రశాఖ ఆచార్యులు ఎస్. రఘునాథ రెడ్డిని నియమించారు. కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ ఎల్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి. -2022 రాష్ట్ర కన్వీనర్ డా.సి.హెచ్.సాయిబాబా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2023వ సంవత్సరం జనవరి 22న, ఫిబ్రవరి 19న నిర్వహించబోయే పోలీస్ నియామక పరీక్షల ఏర్పాట్లు, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ప్రతి పరీక్షా కేంద్రానికీ చీఫ్ సూపరింటెండెంట్‌ల నియామకం, పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించే బాధ్యతలను చూడాలని సూచించారు.

గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌ఎంయు నాయకులు

డిపో మేనేజర్లు మొండి వైఖరి వీడాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లాలోని కడప, మైదుకూరు, జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్న మొండి వైఖరిని వీడాలని ఎన్ఎంయు రీజినల్ కార్యదర్శి సుధాకర్, కడప డిపో అధ్యక్ష, కార్యదర్శులు జయరాము, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం డిపిటిఒ గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రీజనల్ వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంస్థను నష్టపరిచే విధానాలను తక్షణ ఉపసంహరించుకోవాలని చెప్పారు. అన్ని అసోసియేషన్లను సమాన దృష్టితో చూడాలని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని కలెక్టర్, ఆర్టీసీ ఎమ్‌డి, చైర్మన్, ఇడి, ఆర్ఎంఒకు పంపామని తెలిపారు.

తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం

ప్రజాశక్తి-చెన్నూరు

మండల కేంద్రమైన చెన్నూర్‌లో సోమవారం కమలాపురం శాసనసభ్యుడు పి రవీంద్రనాథ్‌రెడ్డి డ్రెయినేజీ, సిమెంట్ రోడ్లు పనులకు ప్రారం భించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం చెన్నూరు- కొత్త రోడ్డు నుంచి ప్రారంభించడంతో తాగునీటి పైప్‌లైన్ పగిలి పోయింది. ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల అధికారుల నిర్లక్ష్యంతో డ్రెయినేజీ కేబుల్ కోసం తవ్వాల్సిన చోట గాక తాగునీటి పైప్‌లైన్ ఉన్న ప్రాంతంలో తవ్వడంతో ఈ సమస్య నెలకొందని స్థానికులు వాపోయారు. ఈ విషయంపై మండల ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ స్పందిస్తూ డ్రెయినేజీ పనులు మరో రోడ్డు పక్క చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పగిలిన తాగునీటి పైప్‌లైన్

దీప బ్లడ్ బ్యాంక్ సేవలు అమోఘం

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలో దీపం బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేసి సేవలందించడం అభినందనీయమని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో దీపబ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ప్రసాద్ బాబు చేతులమీదుగా విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలను కాపా డుతున్నా రన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది రక్త దానం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో దీప బ్లడ్ బాంక్ చెర్మెన్ మల్లికా ర్జునరెడ్డి, టిడిపి నాయకులు సుగవాసి శ్రీనివా సులు, లాయర్ సతీష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సహదేవా, ఆఫ్రోజ్, కటారు శివ, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రసాద్ బాబు

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న జడ్జి కవిత

చట్టం అందరికీ సమానం : జడ్జి

ప్రజాశక్తి - కడప

మన రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికీ సమానమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కడప నగరం గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్, చెన్నూరు మండలం కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు, వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్స్, చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాదీ నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని దీన్నే సంవిధాన దివస్ అని కూడా అంటారన్నారు. అనంతరం విద్యార్థులకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్స్, చర్చ (డిబేట్) నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గాంధీనగర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ సత్య సుజాతమ్మ, కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పారా లీగల్ వాలంటరీ అరుణకుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

కలసపాడు : పోరంవరావింళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు డాక్టర్ చిత్రా గీత, థామస్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి జి. శ్రీకాంత్ రెడ్డి కలసపాడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముద్దం వారి పల్లె, పిడుగుపల్లె, బలిజ పల్లె, అక్కి సిద్ధు పల్లె, లింగారెడ్డి పల్లె, నల్లగొండ పల్లె, నరవ, కరణం వారి పల్లె, హృదయ పేట, పుల్లారెడ్డి పల్లె, రాజుపాలెం, మల్లు వారిపల్లె, బ్రాహ్మణపల్లె, దూలంవారి పల్లె, తెల్లపాడు సెయింట్ ఆంటోనీస్ పాఠశాలల్లో చదువుతున్న 835 మంది విద్యార్థులకు 2,500 నోట్ పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లలు చదువులో రాణించాలంటే ఇలాంటి ప్రోత్సాహకాలను అందించాలనే సదుద్దేశంతో కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నోట్ పుస్తకాలతో విద్యార్థులు

రేపు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్

పాత కలెక్టర్ కార్యాలయంలో డిసెంబర్ 1న ఉదయం 9.30 గంటలకు దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరం జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ పిలుపునిచ్చారు. మంగళవారం 12వ రక్త దాన శిభిరం ఏర్పాటు సందర్భంగా పాత బస్టాండ్ లోని సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాల నుంచి జిల్లా ప్రజలకు ఈ శిబిరం ద్వారా రక్తం ఇస్తూ సేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఉండే ముస్లిం దూదేకుల సోదరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విచ్చేసి బ్లడ్ క్యాంపును విజయవంతం కోరారు. ముఖ్య అతిథులుగా ప్రముఖులు హాజరౌతున్నరన్నారు. సమావేశంలో రాష్ట్ర దూదేకుల హక్కుల పోరాట సమితి గౌరవ సలహా దారులు ఓబులేసు, రాష్ట్రం వర్కింగ్ కార్యదర్శి జి. నజీర్, నాయకులు గఫూర్, దస్తగిరి, స్టేట్ ట్రెజరర్ రూపన గుడి హుస్సేన్, సుబ్బయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

గురజాడను అవమానించడమే

ప్రజాశక్తి-కడప అర్బన్

చాగంటికి 'జడ' పురస్కారం ఇవ్వడం గురజాడను అవమాన పరచడమే అవుతుందని సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ లెనిన్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సనాతన పద్ధతులు వ్యతిరేకిస్తూ స్త్రీల అభ్యున్నతికి కృషి చేసిన గురుజాడ పురస్కారాన్ని సనాతన పద్ధతులను పాటించాలని ప్రచారం చేసే ప్రవచన కారులు చాగంటి కోటేశ్వరరావుకు ఇవ్వడం సరైంది కాదని తెలిపారు.

వైసిపి పాలనలో మహిళలకు పెద్దపీట

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం 11వ డివిజన్ పరిధిలోని కార్పొరేటం కె. శ్రీలలిత, డివిజన్ ఇన్‌ఛార్జి కె. భాస్కర్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సచివాలయం- 2 పరిధిలోని మృత్యుంజయ కుంట, గంగమ్మ గుడి వీధులలోని పలు ప్రాంతాలలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయన ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, మున్సిపల్ ఇఇ కరీముల్లా, వైసిపి నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒకటి నుంచి యోగా క్లాసులు

కడప అర్బన్ : డిసెంబర్ 1 నుంచి యోగా బ్యాచ్ ప్రారంభిస్తూ ఉన్నట్లు యోగా నపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ రంగనాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటన తెలిపారు స్థానిక పటేల్ రోడ్డు ని మిత్ర యోగా సెంటర్ లో 30 రోజుల పాటు యోగా శిక్షణ కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బీపీ,డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు మొదటి బ్యాచ్, 10.30 గంటల నుంచి 11.45 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9848861206, 7013238986లలో సంప్రదించాలన్నారు.

కెజిబివిలో ఆకస్మిక తనిఖీ

పోరుమామిళ్ల టౌన్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుధ్యం, భోజనశాల, స్టోర్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చక్కటి మెనూ ద్వారా భోజనం పెట్టాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో ఫోర్ట్ ఫైడ్ రైస్ కలపడం వల్ల విద్యార్థుల్లో ఐరన్, బి విటమిన్ లోపాలను అధిగమించవచ్చన్నారు. విద్యాలయంలో అన్ని పరిశీలించి అక్కడ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చిత్తా సునందరెడ్డి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రతి గ్రామంలోనూ వైద్య సేవలు

ప్రజాశక్తి- కాశినాయన :

ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం కింద వైద్య సేవలు ప్రభుత్వ కల్పించిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 104 వైద్యులు డాక్టర్ వెంగల్‌రావు పేర్కొన్నారు. మంగళవారం వడ్డమానులో తన సిబ్బందితో కలిసి వైద్యం చేశార. నడవలేని వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బిపి వంటి పరీక్షలు ఇంటివద్ద చేసి అక్కడే మందులు ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు .104 వాహనం నెలకు రెండు సార్లు మీ గ్రామానికి వస్తుందని, అక్కడ అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - వల్లూరు

ఈశ్వర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరుగురు క్షయ వ్యాధిగ్రస్తులకు మంగళవారం పౌష్టికాహారాన్ని సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్నలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, జి.విశ్వనాథరెడ్డి, సునీల్, ఎఎన్ఎం , ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేస్తున్న సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులరెడ్డి

రైలు స్టాపింగ్ కలేనా..!

- జనరల్ మేనేజర్‌ను కలవకుండానే వెనుదిరిగిన ప్రజలు

కట్టుదిట్టమైన భద్రతతో స్టేషన్ చేరుకున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైలు స్టాపింగ్ నిర్ణయం కోసం ఎదురు చూసిన ఈ ప్రాంత ప్రజలకు నిరాశే మిగిలింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మంగళవారం వస్తున్నారని, తమ కోరిక నెర వేరు తుందని ప్రజలు భావించారు. ఆయన కట్టుదిట్టమైన భద్రతతో వచ్చారు. బ్రిటిష్ కాలం నుండి కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్లకు నీటిని నింపుకొని వెళ్లేవారు. ఇది ఈ ప్రాంత ప్రయాణికులకు తక్కువ ఛార్జీతోపాటు సౌకర్యంగా ఉండేది. కరోనా నేపథ్యంలో ప్యాసింజర్ రైళ్లను ఇక్కడ ఆపడంలేదు. దీంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా తయారైంది. ప్యాసింజర్ రైలును ఆపాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితంలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇస్తున్నారని తమ సమస్యను చెప్పుకునేందుకు స్థానికులు రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. కొండాపురం రైల్వేస్టేషన్‌లో దిగిన అనంతరం జనరల్ మేనేజర్ కేవలం స్టేషన్‌మాస్టర్ కంట్రోలింగ్ రూం మాత్రమే పరిశీలించారు. ఆ తర్వాత సమావేశానికి కొందరిని మాత్రమే లోనికి అనుమతించారు. తలుపులు వేసుకొని మాట్లాడుకున్నారు. అక్కడ తెలుగు రాని ఆయనతో హిందీలో వారు మాట్లాడినట్లు సమాచారం. దీంతో ఆ అధికారికి సమస్య చేరిందోలేదోనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక తమ సమస్య ఎప్పటికి తీరుతుందోనని ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.

రెగ్యులర్ ప్రక్రియను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు నాటికి పారా మెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ పక్రియ చేపట్టాలని ఎపి డిఎస్‌సి కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో పారా మెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1లక్ష 30 వేల మంది గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగ నియామకాలు చేపట్టి రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సిబ్బందిని రెగ్యులర్ చేశారన్నారు. 20 ఏళ్ల క్రితం ఎపి ప్రభుత్వం పేపర్ నోటిఫికేషన్ విడుదల చేసి, రాత పరీక్ష నిర్వహించి, ఆర్డర్ ఆఫ్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా, క్లియర్ వేకెన్సీ, శాంక్షన్డ్ పోస్టుల్లో నియామకాలు పొంది వైద్య ఆరోగ్యశాఖలో సేవలు అందిస్తున్నా నేటికీ రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమన్నారు.

యల్లటూరు చంద్రశేఖర్‌కు సన్మానం

చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక బిసి కాలనీకి చెందిన యల్ల టూరు చంద్రశేఖర్‌కు ఇటీవలం వైవియు రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మంగళ వారం కడప నగరంలోని నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యాలయంలో సన్మానం చేశారు. ఎపి రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి, గౌరవాధ్యక్షులు వరప్రసాద్, వెంకటేశ్వర్లు, సంఘం ప్రతినిధులు ఆదినారా యణ, గంగాధర్, రామస్వామి, మద్దిలేటి, భరత్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వివేకా కేసు బదిలీ ప్రభుత్వానికి చెంపపెట్టు

సిఎం తక్షణం రాజీనామా చేయాలి : బి.హరిప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్

వివేకా హత్య కేసును సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరిప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని హరి టవర్స్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాజీ నామా చేయాలన్నారు. సొంత బాబాయ్ హత్య కేసును నిష్పక్షపాతంగా విచా రణ జరగడానికి సహకరించని జగన్ ముఖ్యమంత్రి పీఠానికి అనర్హుడని పేర్కొ న్నారు. జగన్ వల్ల రాష్ట్ర పోలీసు ప్రతిష్ట మంట కలిసిందన్నారు. కేంద్రం రాష్ట్ర డిజిపిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పరువు పోగొట్టుకున్న పోలీ సులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో కళ్లు తెరిచి నిష్పక్షపాతంగా వ్యవ హరించాలని ఆయన సూచించారు. వివేకా కుమార్తెకు ఇప్పటికైనా న్యాయం జరగాలని కోరుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ మీడి యా కో-ఆర్డినేటర్ జనార్దన్, జిల్లా మైనారిటీ కమిటీ ఉపాధ్యక్షుడు అమీర్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌కు వీల్ చైర్స్ వితరణ

జిఎంను సన్మానిస్తున్న పోతుల వెంకటరామిరెడ్డి, చిన్నపరెడ్డి

కడప : పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి, లయన్స్ క్లబ్ గవర్నర్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు రెండు వీల్ చైర్స్ వితరణ చేశారు. ఆయన కడప రైల్వేస్టేషన్ తనిఖీ నిమిత్తం ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా దాతలు విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం వీల్‌ఛైర్స్‌ను జిఎంకు అందజేశారు. అనంతరం జిఎంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ (కడప, అన్నమయ్య) ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథరెడ్డి, కార్యదర్శి గౌరీశంకర్, రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఎర్రగుంట్ల : స్థానిక రైల్వేస్టేషన్‌లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రారంభించారు. రైల్వేస్టేషన్‌లో ఆర్‌పిఎఫ్ బ్యారల్, 30 కెడబ్ల్యు సోలార్ ప్లాంట్, రన్నింగ్ అండ్ క్రూ బుకింగ్ లాబీ, రైల్వేస్టేషన్ ప్రాంగణంలోని పార్క్ ప్రారంభించారు. అనంతరం ప్రొద్దుటూరు రోడ్డు నుండి ముద్దనూరు రోడ్డుకు ప్రజల రాకపోకలకు అనుగుణంగా అడ్డుగా నిర్మించిన ప్రహరీని తొలగించాలని, లేదంటే ఫుట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వైసిపి, టిడిపి, సిపిఐ వేర్వేరుగా జిఎంకు వినతిపత్రాలిచ్చారు.

ఇష్టానుసారంగా తవ్వకాలు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి - చాపాడు

ఇసుక క్వారీని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని పెన్నా నదిలో ఇసుక క్వారీకి అనుమతి పొంది కమలాపురం మండలం విపురాపురం వద్ద ఇసుకను తవ్వుతున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం టిడిపి ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, టిడిపి జిల్లా నాయకులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇసుక తవ్వుతున్న ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చాపాడు మండలం వెదురూరు వద్ద ఈ ఏడాది జనవరి 12న 12 ఎకరాల్లో 48 వేల క్యూబిక్ మీటర్లు ఇసుక తవ్వకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. సదరు కాంట్రాక్టర్ దారులు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రదేశంలో కాకుండా కమలాపురం మండలం విపురాపురం గ్రామ పరిధిలోని ఇసుకను లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వకాలు చేస్తున్నారని తెలిపారు. నదిలో గుంతలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. ఒక మీటరు తవ్వాలని అనుమతినిస్తే నాలుగు నుంచి ఐదు మీటర్ల లోతు తవ్వుతున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక రవాణా పరిరక్షణకు నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన డిఎస్‌పి, ఆర్‌డిఒ, మైనింగ్ ఎడి, డిఎల్ఎస్ చైర్మన్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనల మేరకు నదిలో నీరు ప్రవహిస్తే తవ్వకాలు చేపట్టకూడదని ఉన్నప్పటికీ ఇష్టానుసారుగా తవ్వుతున్నారని ఆరోపించారు. సిఎం సొంత జిల్లాలోనే ఇలా జరిగితే మిగిలిన జిల్లాల్లో పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. న్యాయం కోసం క్వారీని పరిశీలించిన తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. ఇప్పటివరకు తరలించిన ఇసుకను లెక్కలు వేసి కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలన్నారు. వాహనాలను సీజ్ చేసి సంబంధిత బాధితులపై చర్యలు తీసుకోనకపోతే కోర్టుకు వెళ్లి న్యాయం పొందుతామన్నారు. కార్యక్రమంలో చాపాడు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, ఖాజీపేట మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు మిల్లు శీను, రవిశంకర్‌రెడ్డి, మేకల బాబు, సుదర్శన్, తొట్టి అబ్దుల్ కరీం, ఉమాకాంత్, కిరణ్‌కుమార్ రెడ్డి, ఎల్లారెడ్డి, నారాయణ, నాగరాజు, సుబ్బిరెడ్డి, శ్రీనివాసులు, రవీంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా ట్రిపుల్‌ఐటిలో క్రీడా పోటీలు

క్రీడాకారులతో ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి ఆట స్థలంలో మంగళవారం అట్టహాసంగా క్రీడా పోటీలను నిర్వహించారు. సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాలకు చెందిన క్రీడా ఎంపికలను నిర్వహించారు. హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, హాకీ, కబడ్డీ పోటీల్లో బాల బాలికలు ఉత్సాహంగా తమ ప్రతిభను చాటారు. నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌కు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలను ఆర్‌కెవ్యాలీ ట్రిపుల్‌ఐటి సంధ్యారాణి, ఎఒ జిలానీ ప్రారంభించారు. క్రీడాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేశామని ఎఒ జిలానీ తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పివి రమణారెడ్డి, బాలయ్య, షంషాద్ బేగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సీమ'కు ముఖ్యమంత్రి పదే పదే మోసం

ప్రజాశక్తి - వేంపల్లె

విలేకరులతో మాట్లాడుతున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ వాసిగా ఉంటూ ఈ ప్రాంతానికి పదేపదే మోసం చేయడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టును సీమలోని కర్నూల్‌లో ఏర్పాటు చేస్తామని జగన్‌తోపాటు ఆయన పార్టీ వారు పదేపదే ఓ వైపు చెప్పారన్నారు. హైకోర్టు అమరావతిలోనే ఉంటుందని న్యాయ మూర్తులకు, సిబ్బందికి ప్రభుత్వం నివాస వసతి కల్పించిందని, కాబట్టి హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకి తరలించే అంశం ముగిసిన అధ్యాయమని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ సుప్రీం కోర్టులో చెప్పారన్నారు. హైకోర్టు విషయంలో జగన్ ప్రభుత్వం రాయలసీమకు తీరని ద్రోహం చేసిందన్నారు. సిఎం జగన్‌కు ఎందుకు ఈ ద్వంద్వ నీతి, ఈ మోసమని ఆయన ప్రశ్నించారు. రాయలసీమకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు తెప్పించలేదన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సచివాలయాన్ని అమరావతి నుండి విశాఖకు తరలిస్తే ఎక్కువగా నష్టపోయేది రాయలసీమ ప్రజలేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప-రాయచోటి-మదనపల్లి-బెంగళూరు రైల్వే బ్రాడ్ గేజ్ పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో కాకుండా విశాఖలో పెట్టమని జగన్ ప్రభుత్వం లేఖ రాయడం సబబుకాదన్నారు. నిధుల కొరతతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండిపోయినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన శ్రీకాళహస్తి వద్ద ఉన్న మన్నవరం ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం మూసివేస్తు ఉంటే జగన్ ప్రభుత్వం అడ్డుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు ద్రోహం చేస్తున్న వైసిపి పార్టీకి రాబోవు ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, సత్తార్, నరసింహారెడ్డి, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.

హెచ్‌ఐవి, టిబి వ్యాధులపై కళాజాతా

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

హెచ్‌ఐవి, టిబి వ్యాధులపై విద్యార్థులకు కళాజాతా బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ చంద్రకళ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మంగళవారం జమ్మలమడుగు ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా హెచ్‌ఐవి, టిబి వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, కలుషిత సూదులు, కలుషిత రక్త మార్పిడి ద్వారా హెచ్‌ఐవి వస్తుందన్నారు. వీటిని అరికట్టుటకు సురక్షితమైన పద్ధతులు పాటించాలని సూచించారు. దగ్గు ఉన్నట్లయితే గళ్ల పరీక్ష చేయించుకొని క్షయ ఉందోలేదో నిర్ధారించుకోవాలన్నారు.క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే క్షయ పూర్తిగా నయమవుతుందన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ ప్రతాప్‌కుమార్ గమాట్లాడుతూ తరచూ జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం ఉంటే గళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. తమ సందేహం నివృత్తి చేసుకొని హెచ్‌ఐవి రహిత సమాజం కోసం మనమందరం పాటు పడాలని పిలుపునిచ్చారు. జయ శంకర్ కళాజాత బృందం విద్యార్థులకు వీధి నాటకం ద్వారా హెచ్‌ఐవిపై అవగాహన కల్పించారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ టి నరేష్‌కుమార్, పుల్లయ్య, ఉమాదేవి, భారతి, శేఖర్, రమేష్, ఐఐసి మెటీరియల్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, టిబి సూపర్‌వైజర్ రవిశంకర్, చంద్రశేఖర్, ఎల్‌టి రామచంద్ర, వైస్ ప్రిన్సిపల్ గంగాధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

ప్రజాశక్తి - కడప అర్బన్

సుబ్రహ్మణ్య స్వామికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కడప నగరంలోని ప్రకాష్‌నగర్ శివాలయంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణంలో పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు. స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకాలు జరిపారు. సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదం అందించారు. కార్యక్రమంలో అర్చకులు రామమోహన్ శర్మ, వీరేష్, కిరణ్ స్వామి, ధర్మకర్త శ్రీనివాసులు, సభ్యులు, సేవకులు చెన్నూరు శ్రీనాథ్, బాలసుబ్బయ్య, కృష్ణమూర్తి, భాణుప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత ఓటు నమోదును సద్వినియోగం చేసుకోండి

రాయచోటి : పట్టణంలోని ప్రతిభా కళాశాలలో మూడు రోజులుగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి ఉచిత ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహిసున్నామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కరస్పాండెంట్ శివ గంగిరెడ్డి, యూత్ ఐకాన్ వినయ్ కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివ గంగిరెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన పట్టబద్రులు, ఉపాధ్యాయులు డిసెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు డిగ్రీ మార్క్ లిస్ట్, ఫొటో, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, తదితర వివరాలతో కళాశాలలో నిర్వహిస్తున్న ఓటు హక్కు నమోదు కార్యక్రమానికి హాజరై నమోదు చేసుకోవాలన్నారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ రాయచోటి ప్రజలు ఈ ఒక్క అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు 6281453550,8367440762లలో సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు శ్రీహరి ఎంపిక

చిన్నమండెం : స్థానిక బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీహరి నాయుడు జిల్లా స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. అండర్ -14 విభాగంలో వైఎస్ఆర్ జిల్లా స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో అద్భుత ప్రతిభచూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు జయచంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్‌కు సన్మానం

ప్రజాశక్తి -నందలూరు

వక్ఫ్ బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సయ్యద్ అమీర్‌ను టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, ముస్లిం యూత్ కలిసి శాలువా, గద్రతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైనుద్దీన్ మాట్లాడుతూ ఎప్పుడు ముస్లింలకే కాకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ఏ సమస్య ఉన్న స్పందించి సహాయపడే మనిషికి ఇలాంటి మరిఎన్నోఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. సయ్యద్ అమీర్ మాట్లాడుతూ ఈపదవి రావటానికీ కృషి చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తాజుద్దీన్, తోఫీద్, అలీ, సిద్దిక్య, బాబ్జి, నాగార్జున, నవీన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్‌టిపిపి కార్మికుల నిరసన

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తమ సమ స్యలను పరిష్క రించాలని ఆర్‌టిపిపిలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న నిరస నలు మంగళ వారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఆర్‌టిపిపి మెయిన్ గేట్ వద్ద రీజనల్ జెఎసి నాయ కులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 రోజుల నుంచి నిరసనలు చేస్తున్నా యాజమాన్యం గాని, ప్రభుత్వం గానీ స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వినడానికి కూడా వారికి తీరికలేనట్లు వ్యవహరించడం ఆవేదనను కలిగిస్తోందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్ర రూపం దాల్చడానికి జెఎసి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రీజినల్ జెఎసి నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో రిలయన్స్ ట్రెండ్స్ స్టోర్

- ప్రారంభోత్సవ ఆఫర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

రిలయన్స్ ట్రెండ్స్ షోరూమ్

దేశంలో అతి పెద్ద, వేగంగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్, యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ జిల్లాలోని సార్థ కాంప్లెక్స్, ఐటీఐ సర్కిల్, అక్క య్యపల్లి, వికె హోండా షోరూమ్ పక్కన తమ 4వ నూతన స్టోర్‌ని ప్రారంభిం చిందని రిల యన్స్ ప్రతినిధి తెలిపారు. అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీ యమైన దుస్తుల శ్రేణిని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విని యోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటు ధరల్లో లభిస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులకు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక, గొప్ప షాపింగ్ అనుభవం పొందవచ్చని తెలిపారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్‌గా రూ.3,999 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చని చెప్పారు. రూ.3,999 కొనుగోలుపై వినియోగదారులు రూ.4,000 విలువగల కూపన్లు ఉచితంగా పొందవచ్చన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రస్తుత పత్తి పంటలో గులాబీ పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. మం డలంలోని బీచువారిపల్లె గ్రామ పొలాల్లో పత్తి పంటను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వీరయ్య, ఉన్నతాధికారులు రమణారెడ్డి, పద్మజ, వ్యవసాయ అధికారిణి నాగార్చన పాల్గొన్నారు.

శాంతియుత జీవనం గడపాలి : సిఐ కొండారెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

కులమతాలకతీతంగా అందరూ శాంతియుత జీవనం గడపాలని జమ్మలమడుగు రూరల్ సిఐ కొండారెడ్డి సూచించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు మంగళవారం దొమ్మర నంద్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు వంటి వాటిని ఒకరికొకరు గౌరవించుకుంటూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దిశ యాప్ ద్వారా మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాంబ్లింగ్, మట్కా, మద్యం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాల వల్ల కుటుంబ జీవనం నాశనమవుతుందని వివరించారు. వీటికి దూరంగా ఉండాలని సిఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, గ్రామ ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో 'పుట్టా' గెలుపు కోసం కృషి

ప్రజాశక్తి - ఖాజీపేట

పుట్టాను కలిసిన గోవింద్ సుబ్బయ్య, నాయకులు

రానున్న ఎన్నికల్లో మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తానని టిడిపి బిసి సాధికార కమిటీల్లో కడప పార్లమెంటుస్థాయి దాసరి విభాగం కన్వీనర్ గోవింద్ సుబ్బయ్య పేర్కొన్నారు. టిడిపిలో తనకు పదవి వచ్చిన సందర్భంగా ఆయన ప్రొద్దుటూరులోని పుట్టా నివాసంలో మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి. మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కమలాపురం షేక్ ఫరూక్ అహ్మద, కడప పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు మేకల బాబు. నాయకులు నంద్యాల సుబ్బయ్య యాదవ్, పల్లె గంగాధర్, వెంకటరామిరెడ్డి. దాసరి శ్రీనివాసులు యాదవ్, హరినాథ్‌రెడ్డి. మిట్టా శ్రీనివాసులరెడ్డి. నూరుల్లా. డాక్టర్ ఆసిఫ్, జండాల మహబూబ్ బాషా. కమలాపురం గౌస్, నజీర్, ఫజల్ రెహమాన్, కొల్ల చరణ్ పాల్గొన్నారు.

5.22 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం

- 2 కేసులు నమోదు, ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న ఎస్‌పి అన్బురాజన్

జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యంపై ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 5.22 లీటర్ల డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకుని, 2 కేసులు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేశారు. అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, జూదం, నిషేధిత గుట్కాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 14500కు అందించాలని ఎస్‌పి అన్బురాజన్ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

తూతూ మంత్రంగా కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మనుజారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజారెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. బుధవారం జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఉండడంతో కౌన్సిల్ మీటింగ్‌ను త్వరగా ముగించారు. అలా వచ్చి ఇలా వెళ్లినట్లుగా కౌన్సిల్ సమావేశం జరిగింది. అనంతరం అజెండాలోని అంశాలను కౌన్సిలర్లు ఆమోదించడంతో కౌన్సిల్ మీటింగ్ తూతూ మంత్రంగా ముగిసింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే జిఎంకు వినతుల వెల్లువ

కడప రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్

ప్రజాశక్తి - కడప

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం సాయంత్రం సాధారణ తనిఖీలలో భాగంగా కడప రైల్వే స్టేషను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటకల్ నుంచి రేణిగుంట మధ్య ఉన్న స్టేషన్ల అభివృద్ధి, ఇతర అంశాలపై ప్రతి స్టేషన్‌నూ తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కడప రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కడప రైల్వే స్టేషన్‌లోని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్. బి శ్రీనివాసులు సిబ్బంది అరుణ్ కుమార్ జైన్ కు స్వాగతం పలికారు. ఆస్పత్రి పనితీరు జిఎంకు వివరించారు. ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. రైల్వే ఉద్యోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన వెంట డిఆర్ఎం వెంకటరమణారెడ్డి, పిసిఒ ఎం.ధనుంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జాన్ ప్రసాద్, కడప స్టేషన్ మేనేజర్ డి.ఎన్.రెడ్డి, ఆర్‌పిఎఫ్ నాగరాజు, శంకర్, అధికారులు ఉన్నారు.

జిఎంకు సిపిఎం వినతి

కడప అర్బన్ : కడప రైల్వేస్టేషన్‌లో హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం కడప స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. రైలు నంబరు 22919/22920 అహ్మదాబాద్ హమ్‌ఫాసర్ ఎక్స్‌ప్రెస్ రేణిగుంట నుంచి గుంతకల్ వరకు వెళ్తుందని, కడప (హెచ్ఎక్స్) స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రైళ్లు కడపలో ఆగేలా చూడాలని వినతిపత్రం అందజేశారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా రైల్వే స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కడప రైల్వే స్టేషన్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ఒకవైపు ఒక లిఫ్ట్ మాత్రమే ఉందని రెండ వ వైపు మరో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

కడప - బెంగళూరు రైలు మార్గం వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006లో కడప బెంగళూరు బ్రాడ్ గేజ్ లైను మం జూరైందని, 268 కిలోమీటర్లకు గాను ఇప్పటివరకూ కేవలం 21.3 కిలోమీటర్లు పూర్తి అయిందని, మార్గాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కొండా పురంలో అన్ని రైలను ఆపాలన్నారు

జిఎంకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కమలాపురం స్టేషన్లో అన్ని రైలు ఆపాలి.. కమలాపురంలో వెంక టాద్రి ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఆగుతుందని, కొండాపురం, రాయలసీమ, హరిప్రియ, ముంబై- చెన్నై, విశాఖ- కడప, వెంకటాద్రి రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ సభటూరు ప్రసాదరెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. రైల్వే బోర్డు మీటింగ్‌లో రైళు ఆపేందుకు నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు చెప్పారు.

నేడు జగనన్న విద్యా దీవెన

- మదనపల్లె సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - రాయచోటి/మదనపల్లె అర్బన్

'అందరూ చదవాలి అందరూ ఎదగాలి' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొస్తోంది. దీనికి తోడూ పేద విద్యార్థులకు చేయూత నివ్వడానికి పథకాలు అమలు చేస్తోంది. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించాలన్న లక్ష్యంతో రూపకల్పన చేసిన పథకం జగనన్న విద్యా దీవెన. చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 30న జగనన్న విద్యా దీవెన నాలుగో విడత సొమ్మును అన్నమయ్య జిల్లా, మదనపల్లి బహిరంగ సభ వేదిక నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు. నిరుపేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ సకాలంలో, బకాయిలు లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికమే ఆ పిల్లల తల్లులకే చెల్లించి, వారే కళాశాలకు ఫీజులు కట్టేలా చేసి పేదల ఇంట విద్యాజ్యోతులు వెలిగిస్తున్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కళాశాలలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది రాష్ట్రవ్యాపితంగా నాలుగో విడతలో 11,06,243 మంది విద్యార్థులకు గాను అర్హులైన 9,85,360 మంది తల్లుల ఖాతాలలో రూ.693.79 కోట్లు ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేయనున్నారు. జిల్లాలో ఈ పథకం కింద నాలుగో విడతలో 41,779 మంది విద్యార్థులకు గాను అర్హులైన 37,496 మంది తల్లుల ఖాతాలలో రూ.26.46 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేయనున్నడంతో పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సభా వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గిరీష

జగనన్న విద్యా దీవెన నాలుగో విడత పథకాన్ని అన్నమయ్య జిల్లా మదనపల్లి వేదిక నుంచి ముఖమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు. సిఎం పర్యటనకు సబంధించి టిప్పు సుల్తాన్ గ్రౌండ్ వద్ద ఏర్పాట్లను కలెక్టర్ గిరీష, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలసిల రఘురాం, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా పరిశీలించారు. హెలీప్యాడ్‌ను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.

'సేవా భావంతో వైద్య సేవలందించాలి'

పిహెచ్‌సిలో వసతులు పరిశీలిస్తున్న డాక్టర్ రమణ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సురక్షితమని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేయించాలని మినిస్ట్రీ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ డాక్టర్ రమణ పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒపి, రక్త పరీక్షల ల్యాబ్, ఎక్స్‌రే, కానుపుల గదులు, 108, 104 వాహనాలలో వసతులు ఆయన పరిశీలించారు మందుల స్టాక్ వివరాలు, పంపిణీ గురించి ఆస్పత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ భావంతో రోగులకు సేవలు అందించాలన్నారు. కానీ కాన్పులు సమయంలో బాధితుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు కొన్ని ఫోన్ కాల్స్ తమ దృష్టికి వచ్చినట్లు ఆయన అన్నారు విధుల్లో ఎలాంటి అలసత్వం వహించిన చర్యలు తప్పవని ఆయన సిబ్బందికి హెచ్చరించారు. రూ.ఏడు కోట్లతో నిర్మిస్తున్న అదనపు గదులను ఆయన పరిశీలించారు. ప్రతి నెల టిబి, క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి చికిత్సలు అందించాలన్నారు. కాన్పులని ఆస్పత్రికి వచ్చిన వారిని వేరే ఆసుపత్రికి పంపించవద్దని కచ్చితంగా ఆసుపత్రిలోనే కాన్పులు చేసి ఉన్న వాహనం ద్వారా తమ గృహానికి చేర్చాలని పేర్కొన్నారు. రికార్డులు కచ్చితంగా నిర్వర్తించాలని రక్త నమూనాలు సేకరించి తగు చికిత్సలు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగి ఆసుపత్రికి వచ్చిన వారిని వీలైనంతవరకు చికిత్స నిర్వహించాలని ఏ ఆసుపత్రికి రెఫర్ చేయకూడదని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన సిబ్బంది డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసులు, డిపిఎంఒ నాగ శేషారెడ్డి, డిపిఒ నారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, కీర్తి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

'ఇదేమికర్మ'ను విజయవంతం చేయండి : 'నల్లారి'

ప్రజాశక్తి-కలికిరి

డిసెంబర్ రెండో తేదీ నుంచి నిర్వహించే 'రాష్ట్రానికి ఇదేం కర్మ' కార్యక్రమంలో నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం నగిరిపల్లిలోని తన నివాసంలో నియోజవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనంగా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి నిర్వహిస్తున్న ఇదేంకర్మ కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలన గురించి వారికి చైతన్యం కల్పించాలని సూచించారు. ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి మరణించిన వారిని తొలగించి, యువత ఓటరును నమోదు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో మద్దిపట్ల సూర్య ప్రకాష్, తెలుగు రైతు అధ్యక్షుడు రవి ప్రకాష్ నాయుడు, రాజంపేట అధికార ప్రతినిధి కోటపల్లి బాబు, మల్లెల రెడ్డి భాష, నియోజవర్గాలలోని ఆరు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు చిన్నమండెం మండల సమావేశం

ప్రజాశక్తి - చిన్నమండెం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డిసెంబర్ 1న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిపి సుధామాధురి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సొసైటీ అధ్యక్షులు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలన్నారు.

వింత వ్యాధితో ఆవు మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని సరస్వతి పల్లె దళితవాడలో మంగళవారం తెల్లవారుజామున వింత వ్యాధితో ఆవు మృతి చెందినట్లు యజమాని చిర్రా నాగులయ్య తెలిపారు .మూడు సంవత్సరాల కిందట ఒంగోలు జాతికి చెందిన రెండు దూడలను తీసుకొని బిడ్డలు లాగా పెంచుకున్నానన్నారు. అందులో ఒకదానికి ఒళ్లంతా దద్దు లాగా వచ్చి శరీరం పెరగడం ఒక కాలు పూర్తిగా వాచిపోయిందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఎంత ప్రయత్నించినా ఆవును బతికించుకోలేక పోయానని వాపోయారు. ఇటీవలనే రెండు ఆవులను లక్ష రూపాయల ధరకు అడిగినా ఇవ్వలేదని ఇంటిలో బిడ్డల్లాగా పెంచుకున్నానని పేర్కొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై కళాజాతా

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలో తంబళ్లపల్లె బస్టాండ్ దగ్గర మంగళవారం జిల్లా ఏయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు కృషి సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఏయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కలాజత డప్పు కళాకారులచే డప్పులు వాయిస్తూ పాటలు పాడుతూ మాటల ద్వారా ఏయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కలాజాతా బృంద ప్రతినిధి నాగరాజు మాట్లాడుతూ ఏయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చూపడం నేరమని వారి యొక్క జీవన ప్రయాణం పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, సంస్థ సభ్యులు, సిహెచ్‌సి డాక్టర్లు, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, యల్‌టి బాలాజీ, డప్పు కళాకారులు, కృషి సంస్థ సిబ్బంది జగదీష్, కళావతి, సావిత్రి, ప్రజలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు శ్రీహరి ఎంపిక

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన శ్రీహరి

ప్రజాశక్తి - చిన్నమండెం

స్థానిక బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీహరి నాయుడు జిల్లా స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. అండర్ -14 విభాగంలో వైఎస్ఆర్ జిల్లా స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో అద్భుత ప్రతిభచూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు జయచంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

కార్యదర్శుల తీరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - రామసముద్రం

మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపిపి కుసుమకుమారి, ఎంపిడిఒ సురేష్ బాబు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలతో మదనపల్లెలో జరగబోయే ముఖ్యమంత్రి పర్యటనపై రూట్ మ్యాప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎలువనెల్లూరు, కాప్పల్లి, రామసముద్రం పంచాయతీల కార్యదర్శిలు గైహాజరు కావడంతో వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలు జగనన్న విద్యాదేవన, జగనన్న చేదోడు, చేయూత వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల సమక్షంలో విడుదల చేయడానికి మదనపల్లిలో సభ నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అన్ని పంచాయతీల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కుసుమకుమారి

బ్లడ్ బ్యాంక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌బాబు

దీప బ్లడ్ బ్యాంక్ సేవలు అమోఘం

రాయచోటి : పట్టణంలో దీపం బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేసి సేవలందించడం అభినందనీయమని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో దీపబ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ప్రసాద్ బాబు చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం రక్తదానం చేయడం వల్ల అనేకమంది ప్రాణాలను కాపాడుతున్నార న్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది రక్త దానం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దీప బ్లడ్ బాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, టిడిపి నాయకులు సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సహదేవా, కటారుశివ, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

పీలేరు: ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం భాస్కర నేత్రాలయ ఆస్పత్రి, పులిచెర్ల మండలం యల్లంకి వారిపల్లి పంచాయితీ కార్యదర్శి శ్రీబాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భాస్కర్ నేత్రాలయ ఆప్తోమెట్రిస్ట్ షౌకత్ అలీ బాష 63 మందికి కంటి చూపు పరీక్షలు చేశారు. కంటి చూపు సమస్యల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాధురి, సోనీ తదితర సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నత్తనడకన సచివాలయాల నిర్మాణాలు

- నిధులున్నా పనుల్లో అలసత్వం
- అధికారుల పర్యవేక్షణ లోపం

ప్రజాశక్తి-చిన్నమండెం

జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో మొదటిది సచివాలయ వ్యవస్థ. దీని వ్యవస్థ ద్వారా వివిధ శాఖలలో పని చేసే ఉద్యోగస్తులందరిని ఒక సమూహంగా ఏర్పరిచి గ్రామంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి అందే ఫలాలను తారతమ్యాలు లేకుండా వారికి అందజేయాలని సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే చిన్నమండెం మండలంలోని 13 గ్రామపంచాయతీలకు గాను 11 సచివాలయాలను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒక్క సచివాలయానికి దాదాపుగా రూ. 40 లక్షల రూపాయలను మంజూరు చేసింది. అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి లోటు పాట్లు, అవినీతి చోటుచేసుకోకుండా సచివాలయ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఈ క్రమంలోనే చిన్నమండెం మండలంలో సచివాలయాల భవన నిర్మాణాలను ప్రారంభించి దాదాపుగా మూడేళ్లవుతున్నప్పటికీ ఇంతవరకు ఒకటి, అర మినహా మిగతా సచివాలయాలు వివిధ దశల్లో ఉన్నాయి. కొన్ని పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అరకొర సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సచివాలయాలలో ఉద్యోగస్తులు కాలం వెలదీస్తున్నారు.

ప్రారంభ దశలోనే ఆగిపోయిన సచివాలయం

త్వరలో పూర్తి చేస్తాం

సచివాలయాలు మందకుడిగా నిర్మాణాలు సాగుతున్న మాట వాస్తవమే. వాటిని గుర్తించి త్వరితగతిన పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకుంటాం. త్వరలో అన్ని సచివాలయాలు అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తాం.

-హర్షవర్ధన్‌రెడ్డి, మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్.

మాజీ మంత్రి వివేకా కేసు బదిలీ

- తెలంగాణ సిబిఐకి విచారణ బాధ్యతలు
- సుప్రీం తీర్పుపై జిల్లా వ్యాప్తంగా చర్చ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసింది. రాష్ట్రంలో సిబిఐ విచారణ బృందంపై కేసు నమోదు కావడం, ఫలితంగా విచారణ ఆలస్యం కావడం, విచారణ తీరుపై అపనమ్మకం ఎదురైన పరిస్థితుల నేపథ్యంలో వివేకా సతీమణి, కుమార్తెలు వైఎస్ సౌభాగ్యమ్మ, వైఎస్ సునీతమ్మ కేసును పొరుగు రాష్ట్రాలకు బదిలీ చేయాలని గతంలో హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మంగళవారం సుప్రీంకోర్టు విచారించి బాధితుల ప్రాథమిక హక్కుల మేరకు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసినట్లు ఆదేశించింది. వివేకా హత్య తీరుతెన్నుల వివరాలను ఓసారి పరిశీలిస్తే...2019 మార్చి 15న స్వగృహంలోనే హత్యకు గురయ్యారు. ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు గుండెపోటుతో మృతి చెందాడని నమ్మించే ప్రయత్నం చేశారు. అనంతరం పోలీసులు, మీడియా పరిశీలన, పలువురు సందేహాల అనంతరం పోలీసులు హత్యగా నిర్ధారించడం తెలిసిందే. హత్యానంతరం అప్పటి టిడిపి సర్కారు విచారణ నిమిత్తం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ విచారణ నేపథ్యంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ బృందం వివేకా హత్య కేసును సిబిఐకు అప్పగించాలని హైకోర్టును ఆశ్రయించారు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు హైకోర్టులో వేసిన రిట్‌ను ఉపసంహరించుకుని సిట్ సభ్యుల సంఖ్యను పెంచింది. హత్య కేసు విచారణ జరుగుతున్న తీరుపట్ల మృతుని సతీమణి, కుమార్తెలు వైఎస్ సౌభాగ్యమ్మ, సునీతమ్మ అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టుకు వెళ్లి సిబిఐ విచారణ కోరారు. అనంతరం హైకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. అనంతరం సిబిఐ విచారణను వేగవంతం చేసింది. నెలల తరబడి కడప, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లి ఆస్తి తగాదాల కోణం మొదలుకుని క్రిమినల్ కోణం వరకు దర్యాప్తు చేసింది. అనంతరం పలువురు సాక్షులను గుర్తించి విచారించింది. అనంతరం మృతుని డ్రైవర్ దస్తగిరిని అదుపులోకి తీసుకుని అప్రూవర్‌గా మార్చి మరో ఐదుగురి నిందితుల్ని విచారించింది. కోర్టులో ప్రవేశపెట్టి కొందరికీ రిమాండ్ పంపించడం వంటి శిక్షలకు గురిచేసింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఉపద్రవం కరోనా కారణంగా కొంత మందగించింది. సిబిఐ బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వంటి ఆరోపణలు రావడం, ఇందులోనూ విచారిస్తున్న ఓ సిబిఐ అధికారిపై విచారణను ఎదుర్కొంటున్న నిందితులే కేసు పెట్టడం, సిబిఐ వాహన డ్రైవర్‌ను జిల్లాను విడిచి వెళ్లిపోవాలని బెదిరించడం వంటి పరిస్థితుల నేపథ్యంలో కేసు విచారణ తీరు, సాక్షుల భద్రత వంటి సమస్యలు తలెత్తడం తెలిసిందే. వివేకా సతీమణి, కుమార్తెలు సౌభాగ్యమ్మ, సునీతమ్మ సుప్రీం కోర్టును ఆశ్రయించడం, తాజాగా తీర్పు రావడం జిల్లా వ్యాప్తంగా ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

సిఎం సభకు తరలిరండి : మైనార్టీ చైర్మన్

ప్రజాశక్తి కలికిరి

మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఆయన మహల్‌లోని తన కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జగన్ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. **కొత్తకోట :** ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని ఎంపిడిఒ శంకరయ్య పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయులు, జడ్‌పిటిసి రామచంద్ర యాదవ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు. **పీలేరు :** ముఖ్యమంత్రి జగన్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు.

అమీర్‌ను సన్మానిస్తున్న టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్

వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నందలూరు

వక్ఫ్ బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సయ్యద్ అమీర్‌ను టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, ముస్లిం యూత్ కలసి శాలువా, గద్రతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైనుద్దీన్ మాట్లాడుతూ ఎప్పుడు ముస్లింలకే కాకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ఏ సమస్య ఉన్న స్పందించి సహాయపడే మనిషికి ఇలాంటి మరీఎన్నోఉన్నత పదవులు అలంకరిచాలని కోరారు. సయ్యద్ అమీర్ మాట్లాడుతూ ఈపదవి రావటానికి కృషి చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తాజుద్దీన్, తోఫీద్, అలీ, సిద్ధిక్యు, బాబ్జి, నాగార్జున, నవీన్ పాల్గొన్నారు.

ఖాదర్‌సాహెబ్ మృతి తీరని లోటు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాపూరు మండలంలోని ఓబులాయపల్లెకు చెందిన మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ సాహెబ్ మృతి పార్టీకి తీరని లోటని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాదర్ సాహెబ్ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కక్ష్మిబుషి చేశారని తెలిపారు. ఖాదర్ సాహెబ్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఎన్‌టిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

ఎన్‌టిఆర్ చిత్రపటానికి నల్లరంగు హేయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిత్రపటానికి నల్లరంగు వేయడం హేయమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి వెంకటేష్ విమర్శించారు. నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పాకాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మదనపల్లెకు వస్తున్న సందర్భంగా బిటి కళాశాల గోడపై ఉన్న ఎన్టీఆర్ ఫోటోకు నల్ల రంగు వేయడం హేయమైన చర్యన్నారు. దానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కార్యకర్తలు ధర్నా చేయాలని నిర్ణయిస్తే అది తెలిసిన అధికారులు, వైసిపి వారు రాత్రికి రాత్రే తిరిగి ఎన్టీఆర్ చిత్రం గీశారని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తల తెగువ ఏమిటో ఈ చర్య ద్వారా అందరికీ తెలిసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మదనపల్లె ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌కు పేరు మార్చి బటన్ నొక్కడు కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. పరదాల చాటున, బ్యాడికెడ్ల మాటున వెళ్ళడం ఎందుకని ప్రశ్నించారు. నీవు వస్తే ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. ఎలాగు వస్తున్నావు కనీసం మదనపల్లె అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కత్తి లక్షుమన్న, నవీన్ చౌదరి, పటాన్ ఖాదర్ ఖాన్, విజయమ్మ, అరుణ్ తేజ్, ప్రణయ్ రాయల్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌతమ్ కుమార్

మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జగన్మోహన్‌రెడ్డి ఇంకా తాను ప్రతిపక్ష నాయకుడిననే భావనలో వుండటం రాష్ట్రానికి చేటు చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిననే స్పృహలోకి ఇప్పటికైనా రావాలన్నారు. ఆయన ప్రతిపక్ష నాయకునిగా వున్నప్పుడు ఎన్నికల ప్రచార నిమిత్తం మదనపల్లికు విచ్చేసి వేలాది మంది సమక్షంలో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. మదనపల్లెలో టమోటా ప్రాసిసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తానని, ఇస్లామిక్ బాంక్ ద్వారా ముస్లిములకు రుణాలు ఇస్తానని తెలిపారన్నారు. మదనపల్లెలో మెడికల్ కాలేజీ శంకుస్థాపన చేశారని, పనులు ప్రారంభం కాలేదన్నారు. మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా నాయకులు పునీత్, బాలాజీ, అన్సర్ భాష, అసెంబ్లీ నాయకులు సహదేవ, అరుణ్, శివ, బాబు, లక్ష్మీపతి, లక్ష్మీ నారాయణ,అనిల్, కిరణ్, చిరు, రెడ్డి, మహేష్, శీను, ప్రకాష్ పాల్గొన్నారు.

బాలుడిని ఢీకొన్న స్కూటర్ : పరిస్థితి విషమం

ప్రజాశక్తి-ములకలచేరువు

స్కూటర్ ఢీకొని ఓ బాలుడి పరిస్థితి విషమించిన ఘటన మంగళవారం ములకలచెరువులో చోటు చేసుకుంది. మండలంలోని చెక్‌పోస్ట్ వద్ద కాపురం ఉంటున్న చంద్రశేఖర్ కుమారుడు ఆనంద్(9) రోడ్డు పక్కనున్న ఓ చిల్లర దుకాణానికి తినుబండారాలు కొనుక్కోవడానికి వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతున్న బాలుడిని వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితుల్ని స్థానికుల సాయంతో కుటుంబ సభ్యులు 108 వాహనములు చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి ప్రథమ చికిత్సలు అందించి అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి వెళ్లాలని సూచించారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE OF MADANAPALLE
O.E.P.NO.3/20
In
O.S.NO. 207/15
M.Sudeesh Babu. ...Decree Holder
Vs
B.Venkatanarayana. ...Judgement Debtor
SALE NOTICE TO Jdr
B.Venkatanarayana,
B.C.Colony, B.Kothakota.
The above E.P. is filed for recovery of the decree amount gainst the jdr, and sale Notice is here by ordered that you must present before the above court on 13-12-22 by 10-30 A.M. either in person or through pleader to submitt your objection if any, and if you fails to appear before the court on that date, the matter will be decided exparte.
//By Order of the Court//
SURABHI RAMA GOPAL RAO
Advocate/Notary/Receiver,
MADANAPALLE.

చట్టం అందరికీ సమానం : జడ్జి

ప్రజాశక్తి - కడప

మన రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికీ సమానమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కడప నగరం గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్, చెన్నూరు మండలం కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు, వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్స్, చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాదీ నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని దీన్నే సంవిధాన దివస్ అని కూడా అంటారన్నారు. అనంతరం విద్యార్థులకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్స్, చర్చ (డెబిట్) నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గాంధీనగర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ సత్య సుజాతమ్మ, కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పారా లీగల్ వాలంటరీ అరుణకుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి కవిత

మాట్లాడుతున్న మన్సూర్ అలీఖాన్

వక్ఫ్ బోర్డ్ ఆదాయం ఏమైంది?

- డిసిసి మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు 65 వేల ఎకరాలు ఆస్తులు ఉన్నాయని, వాటి ద్వారా వచ్చే ఆదాయం ఏమైనట్లో ప్రభుత్వం చెప్పాలని డిసిసి మైనార్టీ అధ్యక్షులు, ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ అస్తులపై వస్తున్న ఆదాయం వక్ఫ్ బోర్డు చైర్మన్ వివరాలు ప్రకటించగలరా అని ప్రశ్నించారు. శ్వేతపత్రం విడుదల చేసే దమ్మూ ధైర్యం ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వానికి ఉందా అని సవాల్ విసిరారు. ఎపిలో వక్ఫ్ ఆదాయంపై ముస్లిం మైనా ర్టీలకు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టలేదని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆదా యం ద్వారా ఎంత మంది మైనారిటీలు లబ్ది పొందారో నిరూపించాలనిన్నారు. పేద ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేయడంలోనూ, విద్యను అందించడంలో విఫలం అయ్యారన్నారు. రాష్ట్రంలో ఏడు శాతం పన్ను కడుతున్న వక్ఫ్ ఇన్‌స్టిట్యూట్‌లు ఎన్ని ఉనాయో లెక్క లేదని పేర్కొన్నారు. ఆదాయం ఖర్చు వివరాలు ఎందుకు బహిరంగ పర్చడం లేదని వాపోయారు. పారదర్శకత కేవలం ప్రకటనల పరిమితమా అని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా సెక్రెటరీ యహియాభాష, మైనార్టీ నాయకులు మన్సూర్ విక్టోరియా జాకీర్‌బాష పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సిఐ లింగప్ప

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని దేవగుడిపల్లె వద్ద మంగళవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడివున్న వ్యక్తిని అటుగా వెళ్తున్న రాయచోటి రూరల్ సిఐ లింగప్ప చూసి కారు ఆపి వెంటనే ప్రథమ చికిత్స అందించి ఆస్పత్రికి తరలించి తన మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. దేవగుడిపల్లె గ్రామానికి చెందిన గాలి శ్రీనివాసులు టివిఎస్ ఎక్స్‌ఎల్‌లో వెళ్తుండగా మార్గ మధ్యంలో దేవగుడిపల్లె వద్ద బోలెరో పికప్ వాహనం వచ్చి డీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నడిరోడ్డుపై పడి ఉన్న అతన్ని అటుగా మదనపల్లె సిఎం బందోబస్తు విధులకు వెళ్తున్న రాయచోటి రూరల్ సిఐ కారు ఆపి స్థానికుల సాయంతో వెంటనే అక్కడే ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై చిన్నమండెం పోలీసులు కేసు నమోదు చేశారు.

గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న సిఐ లింగప్ప, స్థానికులు

ఉచిత ఓటు నమోదును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని ప్రతిభా కళాశాలలో మూడు రోజులుగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి ఉచిత ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహిసున్నామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కరస్పాండెంట్ శివ గంగిరెడ్డి, యూత్ ఐకాన్ వినయ్ కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివ గంగిరెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన పట్టబద్రులు, ఉపాధ్యాయులు డిసెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు డిగ్రీ మార్క్ లిస్ట్, ఫొటో, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, తదితర వివరాలతో కళాశాలలో నిర్వహిస్తున్న ఓటు హక్కు నమోదు కార్యక్రమానికి హాజరై నమోదు చేసుకోవాలన్నారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ రాయచోటి ప్రజలు ఈ ఒక్క అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు 6281453550,8367440762లలో సంప్రదించాలని తెలిపారు.

ఓటు నమోదు చేసుకుంటున్న యువకులు

సురేష్‌నాయుడు మృతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తిరాజంపేట అర్బన్

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన సురేష్ నాయుడు అనుమానాస్పద స్థితిలో మృతిపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని రాజంపేట టిడిపి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి గంటా నరహరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సురేష్ నాయుడు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.లక్ష అందజేశారు. తన బిడ్డది ముమ్మాటికీ హత్య అంటూ సురేష్ నాయుడు తల్లి ఆరోపించి బోరున విలపించారు. స్థానిక వైసిపి నాయకుడి వర్గీయులే చంపి ఉంటారని ఆరోపణ చేశారు. నరహరి మాట్లాడుతూ ఆరుగురు అక్రమ డాక్యుమెంట్ సృష్టించారని, వారిని విచారణ చేసి నిజాన్ని బయటకు తేవాలన్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విచారించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సురేష్ నాయుడు మృతి చెందిన సంపును పరిశీలిస్తున్న నరహరి

సుబ్రహ్మణ్య స్వామికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరంలోని ప్రకాష్‌నగర్ శివాలయంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణంలో పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు. స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకాలు జరిపారు. సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదం అందించారు. కార్యక్రమంలో అర్చకులు రామమోహన్ శర్మ, వీరేష్, కిరణ్ స్వామి, ధర్మకర్త శ్రీనివాసులు, సభ్యులు, సేవకులు చెన్నూరు శ్రీనాథ్, బాలసుబ్బయ్య, కృష్ణమూర్తి, భాణుప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

'సీమ'కు ముఖ్యమంత్రి పదే పదే మోసం

పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ వాసిగా ఉంటూ ఈ ప్రాంతానికి పదేపదే మోసం చేయడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టును సీమలోని కర్నూల్‌లో ఏర్పాటు చేస్తామని జగన్‌తోపాటు ఆయన పార్టీ వారు పదేపదే ఓ వైపు చెప్పారన్నారు. హైకోర్టు అమరావతిలోనే ఉంటుందని న్యాయ మూర్తులకు, సిబ్బందికి ప్రభుత్వం నివాస వసతి కల్పించిందని, కాబట్టి హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకి తరలించే అంశం ముగిసిన అధ్యాయమని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ సుప్రీం కోర్టులో చెప్పారన్నారు. హైకోర్టు విషయంలో జగన్ ప్రభుత్వం రాయలసీమకు తీరని ద్రోహం చేసిందన్నారు. సిఎం జగన్‌కు ఎందుకు ఈ ద్వంద్వ నీతి, ఈ మోసమని ఆయన ప్రశ్నించారు. రాయలసీమకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు తెప్పించలేదన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సచివాలయాన్ని అమరావతి నుండి విశాఖకు తరలిస్తే ఎక్కువగా నష్టపోయేది రాయలసీమ ప్రజలేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప-రాయచోటి-మదనపల్లి-బెంగళూరు రైల్వే బ్రాడ్ గేజ్ పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో కాకుండా విశాఖలో పెట్టమని జగన్ ప్రభుత్వం లేఖ రాయడం సబబుకాదన్నారు. నిధుల కొరతతో రాయలసీమ సాగనీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండిపోయినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన శ్రీకాళహస్తి వద్ద ఉన్న మన్న వరం ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం మూసివేస్తు ఉంటే జగన్ ప్రభుత్వం అడ్డు కోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు ద్రోహం చేస్తున్న వైసిపి పార్టీకి రాబోవు ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, సత్తార్, నరసింహారెడ్డి, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్‌టిపిపి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తమ సమ స్యలను పరిష్క రించాలని ఆర్‌టిపిపిలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న నిరస నలు మంగళ వారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఆర్‌టిపిపి మెయిన్ గేట్ వద్ద రీజనల్ జెఎసి నాయ కులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 రోజుల నుంచి నిరసనలు చేస్తున్నా యాజమాన్యం గాని, ప్రభుత్వం గానీ స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వినడానికి కూడా వారికి తీరికలేనట్లు వ్యవహరించడం ఆవేదనను కలిగిస్తోందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్ర రూపం దాల్చడానికి జెఎసి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రీజినల్ జెఎసి నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

వివేకా కేసు బదిలీ ప్రభుత్వానికి చెంపపెట్టు

సిఎం తక్షణం రాజీనామా చేయాలి : బి.హరిప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

వివేకా హత్య కేసును సుప్రీం కోర్టు తెలం గాణ రాష్ట్రానికి బదిలీ చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరిప్రసాద్ పేర్కొ న్నారు. నగరంలోని హరి టవర్స్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాజీ నామా చేయాలన్నారు. సొంత బాబాయ్ హత్య కేసును నిష్పక్షపాతంగా విచా రణ జరగడానికి సహకరించని జగన్ ముఖ్యమంత్రి పీఠానికి అనర్హుడని పేర్కొ న్నారు. జగన్ వల్ల రాష్ట్ర పోలీసు ప్రతిష్ట మంట కలిసిందన్నారు. కేంద్రం రాష్ట్ర డిజిపిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పరువు పోగొట్టుకున్న పోలీ సులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో కళ్లు తెరిచి నిష్పక్షపాతంగా వ్యవ హరించాలని ఆయన సూచించారు. వివేకా కుమార్తెకు ఇప్పటికైనా న్యాయం జరగాలని కోరుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ మీడి యా కో-ఆర్డినేటర్ జనార్ధన్, జిల్లా మైనారిటీ కమిటీ ఉపాధ్యక్షుడు అమీర్ పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను అందజేస్తున్న ఆదిత్య ప్రిన్సిపల్ ప్రసాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.25 వేలు విలువ చేసే కంప్యూటర్‌ను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ వితరణ చేశారు. మంగళవారం కంప్యూటర్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించి, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంకితభావం, ఇష్టపడి చదివితే విద్యార్థులు తాము అనుకున్నదని సాధించవచ్చునన్నారు. ప్రస్తుత సమాజం సాంకేతికపరంగా దూసుకు పోతున్నదని, అందుకు అనుగుణంగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. కంప్యూటర్ వితరణ చేసిన ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్‌కు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

జగదీశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎంపిపి

జగదీశ్వర్‌రెడ్డికి ఎంపిపి పరామర్శ

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డిని మంగళవారం ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి పరామర్శించారు. మూడు రోజుల క్రితం అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్‌రెడ్డి అకస్మాత్తుగా జారిపడ్డారు దానితో అతని మోకాలికి తీవ్ర గాయమైంది. ఆయనను ఎంపిపితో పాటు నారెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, వైసిపి నాయకులు నడివీధి సుధాకర్, గంగిరెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి పరామర్శించారు.

వికలత్వ నిర్ధారణను పరీక్షిస్తున్న డాక్టర్ భరత్

సదరన్ క్యాంప్‌లో 13 మందికి పరీక్షలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సదరన్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో 13 మందికి వికలత్వ నిర్ధారణ పరీక్షలో చేశారు. వారికి వికలత్వ శాతాన్ని నిర్ధారిస్తూ సదరన్ క్యాంప్ సర్టిఫికెట్లు పంపిణీకి ప్రతిపాదనలు పంపారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్, బాలాజీ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి శ్రీదేవి

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కలకడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతున్నారని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. మంగళవారం మండలంలోని బాటవారిపల్లిలో వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఎదగాలని ఆశయంగా పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను విద్యార్థులకు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. విద్యార్థులకు అమ్మ-ఒడి, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, గోరుముద్ద, వసతి దీవెన, మనబడి నాడు-నేడు, విద్యార్థులకు విదేశాలతో పోటీపడే విధంగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రిగా దక్కుతుందన్నారు. వసతి గృహాలలో విద్యార్థుల కోసం ఎన్నో రకాల పథకాలు సౌకర్యాలు కల్పించి సొంత ఇంటిని మరిపించేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు, బెడ్ షీట్లు, కార్పెట్లు పంపిణీ చేశారు. బాటవరపల్లి బిసి వసతి గృహం వద్ద ఆహ్లాదకర వాతావరణం తయారు చేసిన వార్డెన్ సుబ్బారామయ్యను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు వైవి.రమణ, సిబ్బంది సుబ్రమణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

రాజంపేట అర్బన్ :స్థానిక ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో జాదుగర్ టైగర్ మహమ్మద్ నెల్లూరు వాసి ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యానికిలోను చేయడమే కాకుండా తాము కూడా ఇంద్రజాల ప్రదర్శన చేయాలనే ఆలోచన వారిలో కల్పించారు. ఇంద్రజాల ప్రదర్శనలో భాగంగా 6వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయిని గాల్లో తేలుతూ చేయడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులతో పలు విన్యాసాలతో కూడిన ప్రదర్శనలు అబ్బుర పరచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు చూడడం వలన సైన్స్ మీద ఒక అవగాహన రావడంతో పాటు మానసిక వికాసాన్ని పొందుతారని అన్నారు. కళాకారులను ప్రోత్సహించడం కోసమే కార్యక్రమాన్ని తమ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రదర్శన చేస్తున్న ఇంద్రజాలకుడు